## జిల్లా కేంద్రంలో మాజీమంత్రి పర్యటన



ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్, మార్చి 30 : జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన పలు కార్యక్రమాల్లో మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని జెర్రిపోతులమైసమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. గోపాల్‌పేట మండలం ఎర్రగట్టుతండాకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు మన్యనాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వనపర్తిలో హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంకు వద్ద ఉన్న జనని ఫొటో స్టూడియోను ప్రారంభించారు. అదేవిధంగా బాలనగర్‌కు చెందిన రుకునందం, సూరిబాబు గృహ ప్రవేశాలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాలరాజు, తిరుపతయ్య యాదవ్, శేఖర్, మన్యంనాయక్, శ్రీనివాసులు, కాశీనాథ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల ఆశోక్, తిరుమల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, బండారుకృష్ణ, జోహెబ్‌హుస్సేన్, చిట్యాల రాము, ఆరీఫ్, వాజిద్, ముని, సంతోష్ ఉన్నారు.

## ముస్లింలకు రావుల ఇఫ్తార్ విందు



పెబ్బేరులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న రావుల

పెబ్బేరు, మార్చి 30 : మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి ఆదివారం పెబ్బేరులో ఇఫ్తార్‌విందు ఇచ్చారు. 30 ఏండ్లుగా ఆనవాయితీగా ఆయన స్థానిక జామమసీదులో ముస్లిం సోదరులకు విందు ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన వారికి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. కుల, మతాలకతీతంగా ప్రజలు జీవనం సాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కర్రెస్వామి, సాయినాథ్, రాములు, దిలీప్‌రెడ్డి, ఎల్లారెడ్డి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

# కాసుల కోసం కక్కుర్తి

- దిగజారుతున్న గద్వాల డిగ్రీ కళాశాల ప్రతిష్ట
- టీసీల జారీకి డబ్బుల వసూలు
- ఏ పని చేయాలన్నా చేయి తడపాల్సిందే
- ప్రిన్సిపాల్ వ్యవహారంపై పలు ఆరోపణలు
- మంచిపని చేస్తే సహించలేకపోతున్న ప్రిన్సిపాల్

గద్వాలటౌన్, మార్చి 30 : గద్వాల కోటలో నిర్వహిస్తున్న ఎంఏఎల్‌డీ కళాశాల అంటేనే ఉమ్మడి జిల్లాలోనే పెట్టింది పేరు.. విద్యకు, క్రమశిక్షణకు మారుపేరుగా దశాబ్దాల పాటు నిలిచి తనకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నది.. కళాశాలలో విద్యనభ్యసించిన ఎందరో రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉన్నత స్థానానికి చేరుకొని కళాశాల పేరును నిలబెట్టారు.. కానీ నేడు కళాశాలలో జరుగుతున్న అవినీతి, ప్రిన్సిపాల్ వ్యవహార శైలి కళాశాల ప్రతిష్టను దిగజార్చుతున్నారా అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. గద్వాల కోటలో 1960లో మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ పేరిట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటైంది. 65 సంవత్సరాలుగా వేలాది మంది విద్యార్థులకు ఉన్నత చదువులను అందించి అత్యున్నత స్థానంలో నిలబెట్టింది. అలాంటి కళాశాలలో నేడు అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. తరగతి గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇది ఇలా ఉంటే కళాశాలలో పెరుగుతున్న అవినీతి మరో సమస్యగా మారింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి పనికి ఓ రేటు పెట్టారు.

**టీసీ కావాలంటే డబ్బులు ఇవ్వాల్సిందే..**

ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో అత్యధిక సంఖ్యలో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉంటారు. ప్రైవేట్ చదువు, ఖర్చులు భరించలేకే ప్రభుత్వ కళాశాలల్లో చేరుతుంటారు. ఫీజులు కట్టేందుకు కూడా డబ్బులు ఉండని పరిస్థితి ఉంటుంది. అట్టి విద్యార్థులతో కళాశాలకు చెందిన కొందరు సిబ్బంది వసూళ్లకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు విద్యార్థుల నుంచి వినిపిస్తున్నాయి. కళాశాల ముద్ర వేయాలన్న రూ.20 నుంచి 50వరకు చెల్లించాల్సి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. టీసీ కోసం వచ్చే విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో సిబ్బంది వసూలు చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఎన్ని సంవత్సరాలు ఉంటే అన్ని వందలు చెల్లించాల్సిందేనని (దరఖాస్తు చేసుకున్న ఏడాది నుంచి ప్రస్తుత సంవత్సరం వరకు) లేదంటే టీసీ ఇవ్వడం కుదరదని ఖచ్చితంగా సిబ్బంది చెప్తున్నారని విద్యార్థులు వాపోతున్నారు. ఈ మొత్తం కూడా ప్రిన్సిపాల్ కనుసన్నల్లోనే నడుస్తున్నదనే రుమార్లు వినిపిస్తున్నాయి.

**సమస్యలు వెంటనే పరిష్కరించాలి..**

గద్వాల టౌన్, మార్చి 24 : జిల్లా కేంద్రంలోని ఎంఎల్‌ఏడీ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఏబీవీపీ నాయకులతో కలిసి కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. కనీస వసతులు లేవని తరగతి గదుల పైకప్పులు కూలుతున్నాయని, పాములు వస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆరోపించారు. అధ్యాపకుల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

**మంచి పనులు చేస్తుంటే నిందలు..**

మంచి పనులు చేస్తుంటే కొన్ని నిందలు తప్పవు. మనం ఉన్నన్ని రోజులు కళాశాలకు ఉత్తమ సేవలు అందిచాలన్నదే నా లక్ష్యం. ఆరోగ్యం బాగా లేక కార్యాలయంలో ఉండడం వాస్తవం. అంతేకాక రాత్రి సమయాల్లో కళాశాలలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు నా దృష్టికి వచ్చింది. వాటిపై నిఘా పెట్టేందుకే రాత్రి సమయాల్లో ఉండాల్సి వస్తుంది. కిందిస్థాయి సిబ్బందిని వేధించడమన్నది వాస్తవం కాదు. టీసీల జారీలో ఎలాంటి అదనపు వసూళ్లు చేయడం లేదు. తీసుకున్నట్లు మా దృష్టికి తీసుకొస్తే ఎవరినీ ఉపేక్షించేది లేదు.

– కలందర్‌బాషా, ప్రిన్సిపాల్, ఎంఏఎల్‌డీ డిగ్రీ కళాశాల గద్వాల

**కళాశాలే ప్రిన్సిపాల్ నివాసగృహంగా..**

కళాశాల చరిత్రలో ఏ ప్రిన్సిపాల్ కూడా కళాశాలలో ఉన్న దాఖలాలు లేవు. అయితే 2023 అక్టోబర్‌లో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన కలందర్ బాషా కొన్ని నెలలుగా కళాశాలనే నివాస గృహంగా మార్చుకున్నారు. ప్రిన్సిపాల్ కార్యాలయన్నే అన్ని విధాలుగా వాడుకుంటున్నారు. ప్రభుత్వపరంగా అన్ని అలవెన్సులు పొందుతున్నా కూడా కళాశాలలోనే ప్రిన్సిపాల్ రాత్రింబవళ్లు ఉండడంపై విద్యార్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవిత్రమైన కార్యాలయంలో బట్టలు ఆరవేయడం, మాంసాహారం తినడం వంటి అసభ్య పనులు చేస్తూ కళాశాల పేరును అప్రతిష్టపాలు చేస్తున్నాడని మండిపడుతున్నారు. అలాగే కళాశాలలో విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులు, సిబ్బందికి వేతనాలు చెల్లింపులో, విధుల కేటాయింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డబ్బులను డిమాండ్ చేస్తు మానసిక వేధింపులకు గురిచేస్తున్నాడన్న ఆరోపణలు న్నాయి. కిందిస్థాయి సిబ్బందితో తన సొంతపనులు చేయించుకోవడం తో పాటు వ్యక్తిగత పనులు కూడా చేయించుకుంటున్నాడన్న ఆరోపణలు ఉన్నాయి.

# తెలుగు లోగిళ్లలో తొలివేడుక ఉగాది

- **భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు**
- **ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్న భక్తులు**

గద్వాల టౌన్, మార్చి 30 : శ్రీ క్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ శ్రీ విశ్వావసు నామ సంవత్సరాన్ని స్వాగతిస్తూ తెలుగు లోగిళ్లలో తొలి వేడుకైన ఉగాదిని జిల్లాకేంద్రంలో ఆదివారం ప్రజలు ఘనంగా నిర్వహించారు. పొద్దు పొడవకముందే నిద్రలేచి తలస్నానాలు ఆచరించి నూతన బట్టలు కట్టుకుని తమ ఇష్టదైవాలను దర్శించుకున్నారు. పండుగ పర్వదినాన షడ్రుచుల పచ్చడిని తయారు చేసి అందరికి పంచుతూ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. సుంకులమ్మ, ఈదమ్మ అమ్మవార్లకు భక్తులు తొలినైవేద్యాలు చేసి భక్తితో కొలిచారు. భూలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయంతో పాటు వివిధ ఆలయాల్లో పూజలు చేసి పంచాంగ శ్రవణ కార్యక్రమాలను నిర్వహించారు. ఫిరంగిచౌరస్తా వద్ద కాషాయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి, మనోజ్‌రెడ్డి, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఘనంగా ఉగాది పండుగ**

గోపాల్‌పేట, మార్చి 30 : ఉగాది పండుగను ఆదివారం గోపాల్‌పేట, ఏదుల మండల ప్రజలు ఘనంగా నిర్వహించారు. షడ్రుచులతో తయారు చేసిన పచ్చడి ఆరగించారు. సాయంకాలం ఆయా ఆలయాల్లో పంచాంగ శ్రవణం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంధ్య, వైస్‌ఎంపీపీ చంద్రశేఖర్, డీసీఎంఎస్ వైస్‌చైర్మన్ హర్యానాయక్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బాలరాజు, మండల మాజీ రైతుబంధు అధ్యక్షుడు తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.

**పెబ్బేరులో..**

పెబ్బేరు, మార్చి 30 : ఉగాది వేడుకలు ఆదివారం మండలంలో నిర్వహించారు. హిందూ జాగృతం ఆధ్వర్యంలో సుభాష్‌చౌరస్తాలో ఉత్సవాలను నిర్వహించారు. అనంతరం పచ్చడిని పంపిణీ చేశారు. బంధు మిత్రులను ఆహ్వానించి పిండి వంటలతో విందులు చేసుకున్నారు.

**మల్దకల్‌లో..**

మల్దకల్, మార్చి 30 : ఉగాది పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. రైతులు తమ వ్యవసాయ పొలాల్లో ఎద్దులకు, పని ముట్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి దుక్కి దున్నడం ప్రారంభించారు. అనంతరం గ్రామ దేవతలకు కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

**పంచాంగ శ్రావణం..**

మండల కేంద్రంలో వెలసిన స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంతోపాటు గ్రామంలో దశమికట్ట వద్ద పురోహితులు రమేశ్‌చారి అధ్వర్యంలో పంచాంగ శ్రావణం వినిపించారు. అనంతరం గ్రామప్రజలు తమ పేర్లపై బలం ఎలా ఉంది, విద్యా, వ్యాపార తదితర విషయాలపై పంచాంగం చెప్పించుకున్నారు. మల్దకల్‌లో ప్రహ్లాదరావు, బాబురావు, వెంకోబరావు, తిమ్మప్ప, పెద్ద మల్లన్న, తిమ్మప్ప, నర్సింహులు, పరుశరాముడు, గోవిందు, పూజారులు పాల్గొన్నారు. అనంతరం పచ్చడిని ప్రజలకు పంపిణీ చేశారు.

**గట్టు మండలంలో..**


గట్టు, మార్చి 30 : ఉగాది పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. పిండి వంటలతోపాటు పచ్చడిని ప్రజలు ఆరగించారు. గట్టుతోపాటు పలు గ్రామాల్లో పంచాంగ శ్రవణం వినిపించారు.

**అయిజలో**

అయిజ రూరల్, మార్చి 30 : మండలంలోని ఆయా గ్రామాల్లో ఉగాది వేడుకను ఘనంగా నిర్వహించారు.

**పంచాంగ శ్రవణం**

వనపర్తి టౌన్, మార్చి 30 : జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి పంచాంగ శ్రవణం నిర్వహించారు. వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం పల్లకిసేవలో స్వామి వారిని ఊరేగించి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పంచాంగ శ్రవణాన్ని సిద్ధాంతి నాగరాజుశర్మ పఠించి ఈ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి హాజరై పంచాంత శ్రవణాన్ని విన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వాకిటి శ్రీధర్, తిరుమల్, లక్ష్మీనారాయ, మాజీ జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, గంధం నాగరాజు, ఆలయ ధర్మకర్త రఘునాథచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



సంకాపురంలో నూత వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టిన రైతు..



గద్వాలలో దశమికట్ట వద్ద పంచాంగ శ్రావణం చెపుతున్న అర్చకులు



వనపర్తిలో పంచాంగ శ్రవణాన్ని వింటున్న ప్రజలు



పెబ్బేరులో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న దృశ్యం



గద్వాలలో సుంకులమ్మకు మొక్కులు చెల్లించుకుంటున్న ప్రజలు

## గ్రామీణ క్రీడలను ఆదరించాలి

**బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు**



పోటీలను ప్రారంభిస్తున్న బాసు హనుమంతు

గట్టు, మార్చి 30 : గ్రామీణ క్రీడలను ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు బాసు హనుమంతు అన్నారు. మండలంలోని రాయాపురంలో ఉగాది సందర్భంగా చేతిరాళ్లు ఎత్తే పోటీలను ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో క్రీడలను ఆదరించి ప్రాంగణాలను నిర్మించిందన్నారు. యువకులు క్రీడలపై దృష్టిసారించి ప్రతిభ కనబర్చాలని కోరారు. క్రీడల్లో ఉద్యోగ అవకాశాలకు కూడా ప్రయత్నించాలని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సంఘాల శాంతి ర్యాలీ



సంతాపం తెలుపుతున్న క్రైస్తవ సంఘాల నాయకులు

ధరూరు, మార్చి 30 : పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యకు నిరసిస్తు మండల కేంద్రంలో క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఎంబీ షాలేము చర్చి నుంచి వైఎస్సార్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. అనంతరం క్రైస్తవ సంఘాల పాస్టర్స్ మాట్లాడుతూ.. సువార్తను ప్రకటిస్తు, సర్వ మానవాళి సమాధానం చెప్పే క్రైస్తవ పాస్టర్లపై దాడులు చేయడమనేది చాలా విచారకరమన్నారు. కార్యక్రమంలో పాస్టర్స్ సుదర్శన్ అబ్రహం, రవికుమార్, కృపరాజు, సురేశ్, హనోక్, క్రైస్తవ విశ్వాసులు డీవై రామన్న, సత్యన్న తదితరులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న రాముడు

అయిజ, మార్చి 30 : సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు రాముడు అన్నారు. ఆదివారం పట్టణంలోని బీఆర్ఎస్ భవన్‌లో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞానవేదిక కమిటీ అధ్యక్షుడు నరేశ్‌కుమార్ ఆధ్వర్యంలో యుగాది కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఈరన్న గౌడ్, భాస్కర్ ఆచారి, వీరేశ్, విజయ్, విష్ణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు


మల్దకల్, మార్చి 30 : మండలంలోని తాటికుంట స్టేజీ వద్ద ప్రజల దాహార్తికి భాస్కర్ నాయుడు చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. కార్యక్రమంలో కృష్ణారెడ్డి, నాగరాజు, గిడ్డయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాఘనపురంలో..**

ఖిల్లాఘణపురం, మార్చి 30 : మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఖిల్లా ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం ప్రారంభించారు.

## విద్యార్థులకు సన్మానం..

పట్టణంలోని బుడగ జంగాల కాలనీకి చెందిన ముగ్గురు విద్యార్థులు నవోదయ విద్యాలయానికి ఎంపికకావడంపై రాముడు అన్నారు. నవోదయకు ఎంపికైన విద్యార్థులు మహేశ్, నరసింహులు, వీరేందర్‌ను సత్కరించి అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న రాముడు

## రేపు ఉచిత కంటివైద్య శిబిరం

అమరచింత, మార్చి 30 : ఆత్మకూర్ ప్రభుత్వ దవాఖాన ఆవరణలో మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం పన్నెండు గంటల వరకు ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని హెల్త్‌సూపర్ వైజర్ సురేందర్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం మాట్లాడుతూ.. రాంరెడ్డి దవాఖాన ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శిబిరంలో ఆయా మండలాలకు చెందిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**SPOKEN ENGLISH**
★ Spoken English for VIPS at Home (Political Leaders / Officers / Business persons) కేవలం 15 రోజుల్లోనే (రోజు 2 గంటలు) మీ ఇంటికే వచ్చి ఈజీగా ఇంగ్లీష్‌లో ఎలా మాట్లాడాలో నేర్పించబడును. Training by A.Venkat Reddy, AVR Institute of Spoken English. Cell No.8187041458.
NT-MBNR

**PLOT FOR SALE**
★DTCP ప్లాట్స్ @ RRR జంక్షన్ కడ్తాల్, ఆమనగల్, శ్రీశైలం రోడ్ 150 గ॥ 530 Sft. 18–28 లక్షలు నెలకు 10K రెంట్. Ph: 9000250099.
NT-337315

**అర్జెంటుగా కావలెను**
★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వసతి సౌకర్యం కలదు. మంచి జీతం కలదు. సంప్రదించండి: 9392663777, 9246663777.
NT-329238

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

## విద్యుదాఘాతంతో కిరాణా సామాను దగ్ధం



షాపు దగ్ధమైన దృశ్యం

పెద్దమందడి, మార్చి 30 : ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో కిరాణం కొట్టులోని సామాను దగ్ధమైన ఘటన మండలంలోని జంగమాయిపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకున్నది. మండలంలోని జంగమాయిపల్లికి చెందిన మంజుల భర్త మూడేళ్ల క్రితం మృతిచెందాడు. ఆమె పిల్లల జీవనోపాధి కోసం కిరాణం డబ్బాను ఏర్పాటు చేసుకొని జీవనం కొనసాగిస్తుంది. ఉగాది సందర్భంగా పెద్ద మొత్తంలో షాపులోకి సరుకులు తెచ్చుకున్న ఆమె ఉదయం 11.00 గంటల వరకు షాపులో ఉండి టిఫిన్ చేసేందుకు వెళ్లింది. కిరాణం డబ్బాలో నుంచి పొగలు రావడంతో సమాచారం అందుకున్న మంజుల డబ్బా తెరిచేలోపే లోపల ఉన్న సామాను విద్యుదాఘాతంతో మొత్తం కాలిపోయాయి. దీంతో బాధితురాలు లబోదిబోమని రోదించింది. రూ.3లక్షల సరుకులు తీసుకువచ్చి పెట్టినట్లు బాధితురాలు చెప్పారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## శిక్షణకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- **ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి**





శిక్షణా తరగతులను ప్రారంభించి మాట్లాడుతున్న చిన్నారెడ్డి

గోపాల్‌పేట, మార్చి 30 : శిక్షణ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు కంప్యూటర్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ, మగ్గం వర్క్, మొబైల్, టూ వీలర్ రిపేరింగ్ కోర్సులతో శిక్షణ ఇచ్చేందుకు ఆదివారం సంస్థ డైరక్టర్ డాక్టర్ కిషోర్ తరగతి గదులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ.. రామానంద తీర్థ పేరిట 1995లో ఏర్పాటు చేసిన అప్పటి ప్రధాని పీవీ నర్సింహారావు ప్రారంభించినట్లు తెలిపారు.కార్యక్రమంలో కిషోర్, రాష్ట్ర మైనార్టీసెల్ కార్యదర్శి కమ్మర్‌మియా, జిల్లా మత్స్యశాఖసెల్ అధ్యక్షుడు యాదయ్య, సింగిల్ విండో చైర్మన్ రఘుయాదవ్ పాల్గొన్నారు.

**రోడ్డు పనులకు భూమి పూజ**

పెబ్బేరు, మార్చి 30 : మండలంలోని రాష్ట్రప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆదివారం రాంపురంలో రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. రాంపురం నుంచి పాత గ్రామానికి నిర్మించనున్న రోడ్డుకు ఆయన శంకుస్థాపన చేశారు.

## ముస్తాబైన ఈద్గా

వనపర్తి టౌన్, మార్చి 30 : రంజాన్ పండుగను పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గోపాల్‌పేట రోడ్డులో ఉన్న ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలకు అధికారులు సిద్ధం చేశారు. ప్రహరీగోడ వెంట అలంకరణ పెయింటింగ్, ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసేందుకు ప్రాంగణమంతా మున్సిపల్ కార్మికులచే అధికారులు శుభ్రం చేశారు. ప్రభుత్వపరంగా ప్రజాప్రతినిధులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రత్యేక టెంట్లు ఏర్పాటు చేశారు.

మసీదులను విద్యుత్ అలంకరణలతో నిర్వాహకులు ముస్తాబు చేశారు.



ఈద్గా వద్ద శుభ్రం చేసిన టెంట్లు ఏర్పాటు చేసిన దృశ్యం

## బుద్ధారంలో పండుగ పూట విషాదం..

**కొడుకు మరణం తట్టుకోలేక తండ్రి తనువు చాలించాడు**



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గోపాల్‌పేట, మార్చి 30 : మండలంలోని బుద్ధారంలో పండుగ పూట విషాదం చోటుచేసుకున్నది. కొడుకు మరణం తట్టుకోలేక తండ్రి తనువు చాలించిన ఘటన బుద్ధారం గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన ఆంజనేయులు (30) ఇటీవలే ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. కొడుకు మరణం తట్టుకోలేక అతడి తండ్రి కోదండం (60)ఆదివారం తెల్లవారు జామున తనువు చాలించాడు. పదిరోజుల వ్యవధిలో ఒకే ఇంట్లో తండ్రి, కొడుకులు మృతి చెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. అదేవిధంగా గ్రామానికి చెందిన మరోవ్యక్తి పసుపుల వల్లెమ్మ (62) అనారోగ్యంతో మృతి చెందింది. మృతుల కుటుంబాల ను బీఆర్ఎస్ నాయకులు పరామర్శించా రు. బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు శ్రావణ్‌కుమార్ కుటంబానికి రూ.2వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు ఓంకార్, ఎండీ గౌస్, శేఖర్, సహదేవుడు, రవి, మద్దిలేటి, శ్రీను, యాదయ్య, మాసయ్య, హనుమంతు, వెంకటయ్య తదితరులు ఉన్నారు.